ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 28.09.2024 సమయం :

13:10 గంటలు

ముఖ్యాంశాలు

1. న్యాయ విద్య లో ప్రతిభ కనపరిచి మైలురాయని చేరుకున్న విద్యార్థులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసించారు. నల్సార్ విశ్వ విద్యాలయం స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

2. హైదరాబాద్ మూసీ నది ప్రక్షాళనలో భాగంగా చేపట్టిన సర్వే ఉద్రిక్తతలకు దారి తీస్తోంది. హైడ్రా బాధితుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ చట్టపరంగా పోరాడుతుందని తెలిపింది

3. రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నారు.

4. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నెల నెల ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో తన మనసులోని ఆలోచనలు పుంచుకునే మన్ కీ బాత్ ప్రసంగంరేపుఉదయం1గంటలకప్రసారమవుతుంది.

PRESIDENT: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ ఉదయం  హైదరాబాద్ చేరుకున్నారు. ఉదయం ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయం చేరుకున్న రాష్ట్రపతికి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు అనసూయ సీతక్క, పొన్నం ప్రభాకర్ స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్రపతి నల్సార్ విశ్వ విద్యాలయం 21వ స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రదర్శన చేసిన 57 మంది విద్యార్థులకు బంగారు పతకాలను అందజేసారు. పీహెచ్‌డీ, ఎల్ఎల్ఎం, ఎంబీఏ, బీఏ ఎల్ఎల్‌బీ, బీబీఏ, పీజీ డిప్లొమా ఇన్ క్రిమినల్ జస్టిస్ మేనేజ్మెంట్ కోర్సులు విజయవంతంగా పూర్తి చేసుకున్న 592 మంది పట్టభద్రులకు రాష్ట్రపతి పట్టాలు ప్రదానోత్సవం చేశారు. నల్సార్ లా విశ్వవిద్యాలయం చాన్స్ లర్ జస్టిస్ అలోక్ అరాదే, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీఎస్ నర్సింహ, గవర్నర్, ముఖ్యమంత్రి, మంత్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బొల్లారం లోని రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటవుతున్న 8 రోజుల భారతీయ కళా మహోత్సవ్ ను రాష్ట్రపతి ఈ సాయంత్రం ప్రారంభిస్తారు. అస్సాం మరో ఏడు ఈశాన్య రాష్ట్రాల సాంస్కృతిక, సాంప్రదాయ కళా వైభవాన్ని ఈ మహోత్సవ్ లో ప్రదర్శిస్తారు. దాదాపు 4 వందల మంది కళాకారులు, చేతివృత్తుల నిపుణులు ఈ ఉత్సవంలో పాల్గొని, ఈశాన్య రాష్ట్రాల కళా వైభవాన్ని హైదరాబాద్ కు పరిచయం చేయనున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ సహా 9 రాష్ట్రాల గవర్నర్లు, కేంద్ర సాంస్కృతిక శాఖ, ఈశాన్య ప్రాంతాల అభివృద్ధి శాఖల మంత్రులు, ఉన్నతాధికారులు హాజరవుతారు. ఇందుకు సంబంధించి 8 రాష్ట్రాల ప్రత్యేక

సాంస్కృతిక, కళా ప్రదర్శన కోసం ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేశారు.
MSM

HYDRA

హైదరాబాద్ మూసీ నది ప్రక్షాళనలో భాగంగా చేపట్టిన సర్వే స్వల్ప ఉద్రిక్తతలకు దారి తీస్తోంది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలోని మూసీ నది గర్భంలో ఉన్న నిర్మాణాలు, నివాసాలను తొలగించేందుకు మూడోరోజు ఆయా జిల్లాల రెవెన్యూ అధికారులు సర్వే కొనసాగించారు. నది గర్భంలో ఉన్న నిర్వాసితులకు నచ్చజెబుతూ మార్కింగ్ వేసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. నదికి సమీపంలోని నివాసాల వద్ద పెద్ద సంఖ్యలో మహిళలు నిరసన చేపడుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. వారికి మద్దతుగా మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ అక్కడికి చేరుకొని మాట్లాడుతూ... మూసీ ప్రక్షాళన పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. సాయిబాబా కాలనీలో రెవెన్యూఅధికారులు నిర్వాసితులను ఖాళీ చేయించేందుకు లారిలను తీసుకురాగా స్థానిక బీజేపీ నాయకులు, మహిళలు అడ్డుకున్నారు. బహదూర్‌పురా, లంగర్‌హౌస్‌లోనూ పెద్ద సంఖ్యలో మూసీ నది వాసులు ఆందోళన చేస్తున్నారు. లంగర్‌హౌస్‌లో ఫిల్లర్ నెంబర్ 102 వద్ద ఆస్రంనగర్ కాలనీకి చెందిన సుమారు 100 మందికి పైగా రహదారిపై నిరసన చేపట్టడంతో రాజేంద్రనగర్ నుంచి మెహదీపట్నం వైపు వెళ్లే వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. తమ నివాసాలు అన్యాయంగా కూల్చివేస్తున్నారని, ప్రభుత్వం తమ నిర్ణయం పట్ల పునరాలోచన

చేయాలంటూ ప్రజలు నిరసనలు చేస్తున్నారు.

SDP
BRS-HYDRA

మూసీలో గోదావరి నీళ్లు పారిస్తామంటున్న ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి అందులో పేదల కన్నీళ్లు పారిస్తున్నారని మాజీ మంత్రి బీఆర్ఎస్ నాయకుడు హరీశ్ రావు విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్ లో ఆయన హైడ్రా కూల్చివేతల బాధితుల ముఖాముఖిలో హరీశ్ రావు మాట్లాడుతూ... బీఆర్ఎస్ చట్టపరంగా బాధితుల పక్షాన పోరాడుతుందని చెప్పారు. గత ప్రభుత్వాలు వారికి అనుమతులు ఇవ్వడంతో పాటు బ్యాంకులు లోన్లు కూడా ఇచ్చాయని, చెమటోడ్చి ఇల్లు నిర్మించుకుని విద్యుత్, నీటి బిల్లులు కడుతున్న వారి ఇల్లు కూలగొట్టడం అన్యాయమని హరీశ్ రావు పేర్కొన్నారు.

DESK
NATIONALLOKADALAT

రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నారు. న్యాయవాదులు, పోలీసులు, కక్షి దారులు సమన్వయంతో వ్యవహరించి రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకునేలా అధికారులు చొరవ తీసుకుంటున్నారు. మహబూబాబాద్ జిల్లా కోర్టు ఆవరణలో లోక్ అదాలత్ ను న్యాయమూర్తి సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... లోక్ అదాలత్ లో క్రిమినల్ కేసులు, బ్యాంకు దావాలు, చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ వివాదాల కేసులు, ప్రామిసరి నోట్ తదితర కేసులను పరిష్కరించుకోవచ్చని చెప్పారు. వివిధ కేసులతో ఏళ్ల పాటు కోర్టుల చుట్టూ తిరిగే

కక్షి దారులకు లోక్ అదాలత్ శాశ్వత పరిష్కారం అందిస్తుందని పేర్కొన్నారు.

DESK/PTC MAHABUBABAD

లోక్ అదాలత్

మంచి మనసుతో ప్రయత్నిస్తే పరిష్కారంలేని సమస్య అంటూ లేదని, ఈ పరిష్కారానికి సరైన వేదిక లోక్ అదాలత్ అని ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రాజ గోపాల్ చెప్పారు. ఖమ్మంలో ఈ ఉదయం న్యాయ సేవాసదన్ లో జాతీయ లోక్ అదాలత్ ను ప్రారంభించి, మాట్లాడుతూ...లోక్ అదాలత్ ద్వారా ఇరుపక్షాలు గెలుపొందే అవకాశం ఉందని, దీంతో ప్రజల మధ్య సుహృద్భావ వాతావరణం పెరుగుతుందన్నారు. PTC, khammam

CHOUTAPPAL-ACCIDENT

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఎల్లంబావి వద్ద ఈ తెల్లవారు జామున ఆగి ఉన్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును, ఓ లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతిచెందగా, పదకొండు మంది గాయపడ్డారు. చనిపోయిన ఇద్దరు ప్రయాణికులు ఖమ్మం జిల్లా ఇల్లందుకు చెందిన సతీష్ కుమార్ (55), తేజ (24) లుగా పోలీసులు గుర్తించారు. Ptc, yadadri

కానిస్టేబుల్ ఆత్మహత్య

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న 27 ఏళ్ల, ఏఆర్ కానిస్టేబుల్ దూసరి బాలకృష్ణ ఈ తెల్లవారు జామున తన తుపాకీతో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి స్వస్థలం మంచాల మండలం. కాగా, కేసు

నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. డెస్క్

PM-MANN KI BAAT

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నెల నెల ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో తన మనసులోని ఆలోచనలు పుంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ప్రసారమవుతుంది. హిందీ ప్రసంగం అయిన వెంటనే తెలుగు అనువాదాన్ని వినవచ్చు. నెలవారి ప్రసంగాల పరంపరలో ఇది 114వ సంచిక. ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ మూడవసారి పదవి బాధ్యతలు చేపట్టిన తరువాత ఇది నాలుగవ సంచిక. ఆకాశవాణి, దూరదర్శన్ నెట్వర్క్ ఈ ప్రసంగాన్ని ప్రసారం చేస్తుంది. ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగం తెలుగు అనువాదం అదే రోజు రాత్రి 8 గంటలకు పునఃప్రసారం అవుతుంది. --------NSD

SWACHHATHA HI SEVA BYTE

స్వచ్ఛభారత్ లో భాగంగా కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 2 వరకు తలపెట్టిన స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం రాజన్న సిరిసిల్ల జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా రుద్రంగి,చందుర్తి మండలాల అభివృద్ధి అధికారి ఏం నటరాజ్, మా ఆకాశవాణి ప్రతినిధి రాచర్ల లక్ష్మీనారాయణతో మాట్లాడుతూ.... BYTE

PTC, SIRICILLA

పోషణ మాసోత్సవం ...

పోషణ మాసోత్సవంలో భాగంగా కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ, ప్రెస్

ఇన్ఫర్మేషన్ బ్యూరో ఆధ్వర్యంలో నల్లగొండ లో ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు పోషకాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాల ప్రదర్శన, ఫోటో ఎగ్జిబిషన్ నిర్వహించి క్యాడేట్లకు అవగాహన కల్పించారు. పీటీసీ, నల్లగొండ

WEATHER: రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు, రేపు ఓ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. ఉమ్మడి వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని చెప్తూ ఎల్లో హెచ్చరిక జారీ చేసొంది. PN

ASIFABAD

ఆసిఫాబాద్ మండలం బూరుగుడ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినిపై లైంగిక దాడి చేసిన నిందితుడిని శిక్షించాలని కోరుతూ... విద్యార్థులు జాతీయ రహదారిపై నిరసన చేపట్టారు. దీంతో దాదాపు గంటన్నర సేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. ఫాస్ట్ ట్రాక్ కోర్టులో వేగంగా శిక్ష పడేలా చేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో విద్యార్థులు నిరసన విరమించారు.

Ptc, asifabad

నిర్మల్

రాత్రి సమయాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. నిన్న రాత్రి లక్ష్మణ చందా మండలంలో ఉన్న కేజీబీవీ పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి

తీసుకురావాలని విద్యార్థులకు చెప్పారు. పీటీసీ, నిర్మల్

Telangana-Swacchata Hi Seva:

రాష్ట్రంలోని అన్నీ గ్రామ పంచాయితీలు త్వరలో ODF ప్లస్ గ్రామాలుగా మారనున్నాయని పంచాయితీ రాజ్, గ్రామీణ ఉపాధి కమిషనర్ అనితా రామచంద్రన్ చెప్పారు. స్వచ్ఛ తా హీ సేవా కార్యక్రమంపై ఆకాశవాణి ప్రతినిధి ఎంఎస్ లక్ష్మీతో మాట్లాడుతూ (SoundByte - అనితా రామచంద్రన్)

--------MSL

CBSE

2025 నుంచి నిర్వహించబోయే 10, 12వ తరగతి పరీక్షలు సీసీటీవీల నిఘాలోనే నిర్వహించాలని నిర్ణయించినట్లు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్-సీబీఎస్ఈ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు అనుబంధ పాఠశాలలకు ఆదేశాలు జారీ చేసింది. 8 వేల పాఠశాలలను పరీక్షా కేంద్రాలుగా ఎంపిక చేశామని, సీసీటీవీ లేని పాఠశాలలను పరీక్షా కేంద్రంగా పరిగణించబోమని చెప్పింది. .

PN

I-CET

పీజీ-బిజినెస్ మేనేజ్ మెంట్ కోర్సుల్లో ప్రశేశాలకు నిర్వహించే ఐసెట్ లో... మిగిలిపోయిన సీట్లను భర్తీ చేసేందుకు ఎల్లుండి ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహిస్తామని ఐసెట్ ప్రవేశాల కమిటీ ఛైర్మన్ శ్రీ దేవసేన తెలియజేశారు. ఎల్లుండి రిజిస్ట్రేషన్లు, అక్టోబర్ ఒకటి, రెండో తేదిల్లో ఆప్షన్ల నమోదు, నాలుగో తేది సీట్లా కేటాయింపు ఉంటుందనిపేర్కొన్నారు Desk

INTER

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాల గడువును తెలంగాణ ఇంటర్మడియట్ బోర్డు మరోసారి పొడిగించింది. ప్రభుత్వ కళాశాలల్లో 500 రుపాయిల ఆలస్య రుసుముతో, ప్రయివేట్ కళాశాలల్లో జరిమానా లేకుండా అక్టోబర్ 15 వరకు ప్రవేశం పొందేందుకు అవకాశం కల్పించింది. కాగా, విద్యార్థులను చేర్పించే కళాశాలలకు ప్రభుత్వ గుర్తింపు ఉందో? లేదో? నిర్ధారణ చేసుకున్న తర్వాతే అడ్మిషన్ తీసుకోవాలని ఇంటర్ బోర్డ్ తల్లిదండ్రులకు సూచించింది. Desk